క్లుప్తంగా

భూ భారతిపై రైతులకు అవగాహన



ధన్వాడ: భూభారతి పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు లైవ్ టెలికాస్టింగ్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు భూభారతి ఎలా పనిచేస్తుందని అవగాహన కల్పించారు. ఇందులో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, సింగిల్ విండో అధ్యక్షులు వెంకట్రామ్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నవీన్, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

‘దివ్యాంగుడికి ట్రై సైకిల్ ఇప్పిస్తా’



నారాయణపేట: తనకు తల్లిదండ్రులు ఎవరు లేరని, దివ్యాంగుడినైన తనకు ట్రై సైకిల్‌ను ఇప్పించాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డిని అంబేడ్కర్ విగ్రహం వద్ద కలిసి విజ్ఞప్తి చేశాడు. రాజ్‌కుమార్ రెడ్డి అతనికి ట్రై సైకిల్ ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి డాక్టర్ కె.రాజ్ కుమార్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం



మాగనూర్: రోడ్ల వెంట చెట్ల కింద మందుబాబులు కూర్చొని మద్యం తాగి తర్వాత ఖాళీ సీసాలను పంట పొలాల్లో విసిరేస్తున్నారు. దీంతో పొలం దున్నె సమయంలో, పంటల ఆరబోత సమయంలో నాట్లు వేసే సమయంలో, కలుపు తీసే సమయంలో, మందులు పిచికారీ చేసే సమయంలో రైతులకు, కూలీలకు పగిలిన సీసా పెంకులు గుచ్చుకుని కాళ్లు, చేతులు రక్తమోడుతున్నాయి. మద్యం మత్తులో పొలాల్లో సీసాలు విసిరేయడంతో అవి పగిలి రైతుల వ్యవసాయ పనులకు ఆటంకంగా మారుతున్నాయి. మాగనూర్ మండలంలోని నల్లగట్టు సమీపంతో మందిపల్లి, అడవి సత్యారం, వర్కూర్, నేరడగం గ్రామాల్లో రోడ్డు శివారు ప్రాంతాల్లో రోడ్ల వెంట మందుబాబులు విచ్చలవిడిగా మద్యం తాగుతున్నారు. మద్యం సీసాలు పొలంలో వేయడంతో అవి పగిలి రైతులకు, కూలీలకు, ఎద్దులకు గాయాలవుతున్నాయి. మందుబాబుల విచ్చలవిడిగా పొలాల్లో తాగి సీసాలు వేయకుండా, పోలీసు వారు ఇలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బంగారు నగతో ఉడాయించిన మహిళ





కోస్గి: దుకాణంలో జనం రద్దీని ఆసరా చేసుకొని యజమాని కళ్లు గప్పి ఓ మాయలేడి బంగారంతో ఉడాయించిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. బాధితుడి కథనం మేరకు.. పట్టణంలోని పూ జా జ్యువెలర్స్ బంగారు దుకాణంలో ఆదివారం వారం తపు సంతతో పాటు పెళ్ళిళ్ల సీజన్ కావడంతో జనం రద్దీ ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో ఓ మహిళ తనకు బంగారు నక్లెస్ కావాలని యజమానితో బేరం మొదలు పెట్టింది. 2.3 తులాల బంగారు నక్లెస్ ఎంపిక చేసుకుంది. నగను ధరించి అద్దంలో చూసుకుంటున్న క్రమంలో యజమాని వేరే వ్యక్తులతో బేరం మొదలు పెట్టాడు. క్షణాల్లోనే యజమాని కళ్లుగప్పి మాయలేడి రూ.2.15 లక్షల విలువైన బంగారు నగతో అదృశ్యమైంది. యజమాని లేచి చూసే సరికి మహిళ లేకపోవడంతో అందరు పట్టణంలో వెతికినా ఫలితం దక్కలేదు. ఈ దృశ్యాలన్ని సీసీ కెమెరాలో రికార్డు కావడంతో సీసీ కెమెరా రికార్డుల ఆధారంగా సదరు మహిళ ఆచూకీ కోసం చుట్టుపక్కల గ్రామాల్లో వెతికినా దొరలేదు. దీంతో దుకాణ యజమాని సురేష్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అందరివాడు అంబేడ్కర్

- ఘనంగా నివాళులర్పించిన ప్రజలు
- విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసిన నాయకులు
- ర్యాలీలో మార్మోగిన జై భీం నినాదాలు

సాక్షి, నెట్‌వర్క్: భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు వాడవాడల ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ కుల, మతాలకు అతీతుడని, అందరివాడు అంబేడ్కరుడని కొనియాడారు. విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

❒ నారాయణపేట విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చిత్రపటానికి విద్యుత్ శాఖ ఏఈ మహేష్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యాశాఖ కార్యాలయం ఎదుట సెక్టోరియల్ అధికారి నాగార్జున అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

❒ పట్టణంలోని డీఈఓ కార్యాలయం, ఆర్టీసీ డిపో, ఫైర్ స్టేషన్, ఆర్టీఓ, ఎంపీడీఓ కార్యాలయాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, గిరిజన ఉద్యోగుల సంఘం, పీఆర్‌టీయూ, తపస్ ఉపాధ్యాయ సంఘం, టీఎస్ యూటీఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం, సీఐటీయూ, లయన్స్‌క్లబ్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

❒ నారాయణపేట మండలంలోని సింగారం, బండగొండ, కోటకొండ, తిర్మలాపూర్, బైరంకొండ, జాజాపూర్, చిన్నజట్రం, లక్ష్మీపూర్, కొల్లంపల్లి, అప్పిరెడ్డిపల్లి గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

❒ కొత్తపల్లిలో అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కట్టుబడి ఉండాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ యువతను ఉద్దేశించి మాట్లాడారు. కొత్తపల్లి మండలం లోని భూనీడులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌సీ నవీన్‌కుమార్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

❒ మాగనూర్ మండలం కేంద్రంలో అంబేడ్కర్ యువజన సంఘం, బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం నాయకులు ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేడ్కర్ కూడలి వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉజ్జెల్లి గ్రామంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల చైర్మన్ సీతాదయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి హాజరై ఘనంగా నివాళులర్పించారు.

❒ కోస్గి పట్టణంలోని శివాజీ చౌరస్తాలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్‌కుమార్, ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు బ్యాగరి రాములు మాట్లాడారు. మండలంలోని బోలోనిపల్లిలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

❒ కృష్ణా మండలంలోని ముడుమాల్, హిందుపూర్, ఆలంపల్లి, కున్సీ గ్రామాల్లో అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. హిందుపూర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

❒ ధన్వాడ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి అఖిలపక్షం నాయకులు పూలమాలలు వేశారు. అనంతరం పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయంలో చిత్రపటానికి నివాళులర్పించారు

❒ మరికల్ మండల కేంద్రం, తీలేర్, కన్మనూర్ గ్రామాల్లో ఘనంగా అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. మరికల్‌లో శోభాయాత్ర నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

❒ ఊట్కూరు, బిజ్వార్, అవుసలోనిపల్లి, ఓబులాపూర్, పులిమామిడి తదితర గ్రామాలలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాపూర్ గ్రామంలో నూతన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఊట్కూరులో భారీ ర్యాలీ నిర్వహించారు.

❒ మద్దూరు, పెదిరిపాడ్ , నందిపాడ్, దమ్‌గాన్‌పూర్, మోమినాపూర్, ఖాజీపూర్, తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు.



నారాయణపేటలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు

గొప్ప దార్శనికుడు అంబేడ్కర్

ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

దామరగిద్ద: రాజ్యాంగ నిర్మాణంతో కీలక భూమిక పోషించి సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా కృషి చేసిన గొప్ప దార్శనికుడు డాక్టర్ భీంరావ్ అంబేడ్కర్ అని, ఆయన సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాన్‌కుర్తి, దామరగిద్ద గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో బహుజన సంఘాలు, సీపీఎం, సీపీఎంఎల్, కాంగ్రెస్, టీడీపీ, టీఆర్ఎస్, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



దామరగిద్దలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ఆశయ సాధనకు కృషి చేయాలి



మక్తల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీ డీకే అరుణ

- ఎంపీ డీకే అరుణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్: అంబేడ్కర్ ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్‌లో అంబేడ్కర్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, అంబేడ్కర్ సంఘం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీ, ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేడ్కర్ నగర్‌లో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. మక్తల్‌లో భారీగా ర్యాలీ నిర్వహించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ర్యాలీలలో అంబేడ్కర్ పాటపై డాన్సులు చేసి చూపరులకు కనివిందు చేశారు. మాద్వార్, అనుగొండ, కర్ని, లింగంపల్లి, జక్లేర్, రుద్రసముద్రం గ్రామాల్లో జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ నర్సింహగౌడ్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



మక్తల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆలంపల్లిలో..



నారాయణపేటలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



బైరంకొండ అంగన్‌వాడీ కేంద్రంలో....



నారాయణపేటలో నివాళి అర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు



కోస్గిలో మాట్లాడుతున్నా బ్యాగరి రాములు



ధన్వాడలో ర్యాలీ నిర్వహిస్తున్న దళిత సంఘం నాయకులు



గోటూర్ గ్రామంలో..



మరికల్‌లో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో టీఎమ్మార్పీఎస్ నాయకులు



బాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న నాయకులు



ఊట్కూరులో మాట్లాడుతున్న కొక్కు శంకర్



మాగనూర్‌లో..



ఉజ్జెల్లిలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సీతా దయాకర్‌రెడ్డి



మద్దూర్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అంబేడ్కర్ వాదులు

ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు



శబరిపీఠంలో స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ఊట్కూరులో అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న భక్తులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయాల్లో సోమవారం స్వామివారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వల్లపల్లిరోడ్‌లోని శబరిపీఠం, యాద్గీర్‌రోడ్‌లోని అయ్యప్పస్వామి దేవాలయంలో తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరణుఘోషతో 18 మెట్లపై జ్యోతులు వెలిగించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్ రెడ్డి, కాకర్లభీమయ్య, వెంకటేష్, నర్సింహ, రవి, బాలు, అప్పి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

ఊట్కూరు: మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి సన్నిధానంలో సోమవారం అయ్యప్ప పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పులిమామిడిలో అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు భగవంతు, రఘువీర్, శంకర్, తమ్మిరెడ్డి, దొడ్డి శ్రీను, వెంకట్రాములు, భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

మద్దూరులో అయ్యప్ప జన్మదినోత్సవం

మద్దూరు: మండల కేంద్రంలోని కాచేరువు శివారులోని అయ్యప్ప ఆలయ నిర్మాణ సముదాయంలో అలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. మాలదారుడు నారాయణరెడ్డి దంపతులు అయ్యప్పస్వామికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. మండలంలోని మాల దారులు మహేష్, సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, విష్ణు సురేందర్‌గౌడ్, శ్రీనివాస్, వెంకట్‌రాములుగౌడ్ తదితరులు పూజలు చేశారు. అలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రకాష్, రామకృష్ణ. అంజి, పిలగంట్ల వెంకటప్ప, శ్రీనివస్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ బండారు మహోత్సవం

మాగనూర్: మాగనూర్ మండలంలోని ఉజ్జెల్లి గ్రామంలో మదాసీ కుర్వ కులస్తులు నిర్వహిస్తున్న ఎల్లమ్మ బండారు మహోత్సవం మూడో రోజు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల చైర్ పర్సన్ సీతాదయాకర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం గుడి వద్ద పూజలు నిర్వహించారు. భక్తులపై బండారు చల్లుతూ అందరిని క్షేమంగా చూడాలని ఎల్లమ్మ తల్లిని కోరారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా పసుపు మయంగా మారింది. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఉజ్జెల్లి గ్రామంలో ఎల్లమ్మ బండారోత్సవంలో పాల్గొన్న సీతాదయాకర్‌రెడ్డి

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

మక్తల్: మండలంలోని మంతన్‌గోడ్‌లో డీఆర్‌డీఏ, ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మక్తల్ మార్కెట్ చైర్ పర్సన్ గవినోళ్ల రాధమ్మ సోమవారం ప్రారంభించారు. వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రబీ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని కోరారు. అనంతరం మక్తల్ మార్కెట్ యార్డులో చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కోస్గి రూరల్: వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిందని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ అధ్యక్షులు తూం భీంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కోస్గి, సర్జ కాన్‌పేట్, గుండుమాల్ మండలంలో గుండుమాల్, బోగారం గ్రామాలలో ప్రారంభించారు. వరి మద్దలు ధర గ్రేడ్ ఏ రకం రూ.2320 , గ్రేడ్ బి రూ.2300 ఉంటుందన్నారు. తేమ శాతం 12 వరకు ఉండాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఉపాధ్యక్షులు వేణుగోపాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘువర్ధన్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, నాగులపల్లి నరేందర్, హరి, రాజేష్, అన్న కిష్టప్ప, టెంటు నర్సింహ, డైరెక్టర్లు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

వైద్యురాలిని ఘనంగా సన్మానించిన ఎంపీ

మక్తల్: మండలంలో కర్ని గ్రామానికి చెందిన జి.పావని ఇటీవల మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఎంబీబీఎస్ పూర్తి చేయడంతో ఆమెకు ఎంబీబీఎస్ పట్టాను పొందారు. సోమవారం కర్ని గ్రామానికి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వైద్యురాలిగా పట్టా పొందిన జి.పావనిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఆమెతో పాటు తల్లిదండ్రులను మాజీ ఎంపీటీసీ చిన్నరంగప్ప, సులోచనమ్మలను ప్రత్యేకంగా అభినందించారు. మాజీ ఎంపీటీసీ చిన్నరంగప్ప, కర్నిస్వామి, విజయభాస్కర్‌రెడ్డి, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

